# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 బుధవారం 20 మే 2026


## వెంకన్న సన్నిధిలో... బాపిరాజుతో రాయల మురళి.

పుట్టపర్తి డెస్క్ మే 19 సీమ వార్త.



తిరుమలలో టీటీడీ పాలకమండలి మాజీ అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కనుమూరి బాపిరాజు ని కలిసి కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకోవడం చాలా సంతోషం బాపిరాజు తో మాట్లాడుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది.

# " స్వపక్షం " లో "పచ్చ"ని విపక్షం...!!

మాజీ ఎంపీ నిమ్మల, సిట్టింగ్ ఎంపీ.లు పార్థతో మంత్రి సవితకు విభేదాలు.

మరోవైపు కలవర పెడుతున్న ప్రతిపక్ష వైకాపా సంధిస్తున్న అస్త్రాలు.

మహానాడులో ప్రభుత్వంలో పెను మార్పులకు అవకాశం.


ముఖ్యమంత్రి మూల్యాకనంలో మార్కులు తగ్గిన మంత్రి ఎవరు..!!

శాఖల నిర్వహణలో వైఫల్యం...ప్రజల్లో వ్యతిరేకత... నాయకుల్లో లేని ఐక్యత.



( పుట్టపర్తి డెస్క్ --- సీమవార్త ):

అదిగో ఇదిగో అంటూనే ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడిచిపోయింది.మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై, పెద్దగా రాజకీయ అనుభవం లేకుండా మంత్రులుగా ఉన్న వారిలో పరిణతి లేక ప్రభుత్వానికి తలనొప్పిగా మారిన వారు మంత్రివర్గంలో కొందరు ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి వారి నైపుణ్యం, ప్రజల్లో సాధించిన అభిమానం లాంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని మార్కులు ఇచ్చే సంప్రదాయం కొన్నేళ్లుగా టీడీపీ.లో కొనసాగుతోంది..ఈ శల్య పరీక్షలో తీసికట్టుగా మార్కులు సాధించిన ప్రజాప్రతినిధులకు సి.ఎం.హెచ్చరికలు జారీచేస్తూ పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించిన సంగతి తెలిసిందే. ఈ విధంగా సి.ఎం.హెచ్చరికలు జారీ చేసిన వారిలో ఉమ్మడి అనంతజిల్లాకి చెందిన పెనుకొండ సవితమ్మ ఉన్న విషయం బహిరంగ రహస్యం. కొంతకాలంగా ఆమె మాటతీరు, పనితీరు పట్ల ప్రజలు, కార్యకర్తలు పూర్తి అసంతృప్తితో ఉన్నారు.ఎంతోకాలంగా స్వపక్షం లో విపక్ష్యం ఆమెకు ఉండనే ఉంది. పార్లమెంట్ సభ్యుడు బి. కె.పార్థసారథి ఆమెపై గుర్రుగా ఉన్నారు. మొదటిసారి ఎమ్మెల్యే పదవి దక్కించుకుని ఏకంగా సవిత మంత్రి కావడాన్ని ఆయన ఏమాత్రం జీర్ణించుకోలేక పోతున్నారు.



- మిగతా3లో

## "పట్టు "పై పట్టు సాధిద్దాం..!!

.....మల్బరీ తోటల సాగును ప్రోత్సహించాలి : ....జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

.....కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో సిల్క్ సమగ్ర-2 కార్యక్రమం.

..... ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



అనంతపురం, మే 19 సీమ వార్త

మల్బరీ తోటల సాగును మరింత ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కుందుర్పి మండలం ఎనుములదొడ్డిలో ఆంధ్రప్రదేశ్ పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో సిల్క్ సమగ్ర-2 (2023-24) కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన మధుర సిరి చాకీ పెంపక కేంద్రాన్ని, సెరికల్చర్ లో జరిగే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామంలో సి.ప్రశాంత్ చెందిన - మిగతా3లో

## పల్లె పల్లె కూ.....ఏమి కావాలి, ఏమి చెయ్యాలి ఇదే మన టార్గెట్..!!

...రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి ...అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

...క్యాంప్ కార్యాలయంలో పి.ఆర్.ఐ అధికారులతో సమావేశం

....గ్రామాల వారిగా చేసిన అభివృద్ధిపై నివేదిక సిద్ధం చేయాలన్న సునీత

...ఆత్మకూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే సునీత



# బాల బాలికలకు ఉన్న....
# హక్కు పై అవగాహన కల్గి ఉండాలి.

.... కిశోర వికాసం కార్యక్రమం , బాలికలకు హక్కులు, చట్టాల పై అవగాహన.

.... పాల్గొన్న సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల మే 19 సీమ వార్త

గోరంట్ల పట్టణం లోని రెండవ సచివాలయం పరిధి లోని రామ శంకరయ్య కాలనీ, గోరంట్ల 5 అంగన్వాడి కేంద్రాలలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కిశోర వికాసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మంగళవారం అంశం అయిన బాలల హక్కులు,చట్టాల పై అవగాహన మరియు వాటి ప్రాముఖ్యత పైన బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ మన దేశంలో బాల బాలికలకు అనేక హక్కులు మరియు బాల బాలికలను రక్షించడానికి అనేక చట్టాలు ఉన్నాయి.బాల బాలికలకు జీవించే హక్కు అంటే ఆరోగ్యంగా సురక్షితంగా జీవించే హక్కు ఉంది .విద్య హక్కు ప్రతి బాల బాలికలకు ఉచితంగా విద్య పొందే



హక్కు, రక్షణ హక్కు హింస దోపిడీ, బాల కార్మికత్వం వంటి వాటిపై రక్షణ పొందే హక్కు ,అభివృద్ధి హక్కు అంటే మంచి ఆహారం ఆరోగ్యం ఆటలు అభివృద్ధికి అవసరమైన అవకాశాలు పొందే హక్కు, తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పే హక్కు బాలల ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు , అంటే 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచిత విద్య పొందే హక్కు ఉంది. అలాగే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ,



ఈ చట్టం ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు అబ్బాయిలకు 21 సంవత్సరాల లోపు వివాహం నిషేధం. అలాగే బాల కార్మిక నిషేధ చట్టం పిల్లలను పనిలో పెట్టడం నిషేధం. ఫోక్సో చట్టం , ఈ చట్టం పిల్లలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ .కల్గిస్తుంది అని తెలియజేశారు. అలాగే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్లు రూప, శారద,జయబాయి పాల్గొన్నారు.

# మేము ఇచ్చే బర్త్ డే గిఫ్ట్... ఆ ఇద్దరు గద్దే నెక్కడమే.

.....రాజారెడ్డి దేశాలతో...చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు.

.....గోరంట్లలో ఘనంగా చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

.... ముఖ్యఅతిథిగా పాల్గొన్న.. చరణ్ రెడ్డి ఆప్త మిత్రుడు, వైసిపి నేత హరినాథ్ రెడ్డి.

గోరంట్ల మే 19: సీమ వార్త

మాజీ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను గోరంట్ల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీ భర్త చరణ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాజీ ఉపసర్పంచ్ రాజారెడ్డి ఆదేశాల మేరకు వైసిపి యువ నాయకులు భక్తర్ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉషాశ్రీ చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పెనుగొండ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉషాశ్రీ చరణ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుని, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ప్రతి కార్యకర్త లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ వైస్సార్సీపీ నాయకులు హరినాథ్ రెడ్డి , మరియు, పట్టణ యువజన అధ్యక్షులు సుమన్ రెడ్డి, మరియు జీనవాండ్ల పల్లి సాయి, స్టూడియో హనుమంత్ రెడ్డి, 3వ వార్డు



సీనియర్ వైస్సార్సీపీ నాయకులు ముస్తఫా, ఆటో సోముశేఖర్, అశోక్ కుమార్ నాయక్, శ్రీనాథ్, చంద్ర,చంటి, భానుప్రకాష్, గోపాలరెడ్డి, బోర్ వెల్ ఈశ్వర్, భక్తర్, మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి నాణ్యమైన ఆహారాన్ని అందించడం సామాజిక బాధ్యత

--కళ్యాణదుర్గంలో ఆహార భద్రత శిక్షణా కార్యక్రమం

--ప్రతి ఆహార వ్యాపారి శిక్షణ, అనుమతి పత్రం తప్పనిసరి

--నాణ్యమైన ఆహారం అందించడం సామాజిక బాధ్యత

-- శిక్షకుడు ప్రవీణ్ కుమార్

కళ్యాణదుర్గం, మే 19, సీమవార్త:

ఆహారం అనేది కేవలం ఆకలి తీర్చేదిగా మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే కీలక అంశమని, అందువల్ల ఆహార భద్రత ప్రమాణాలను ప్రతి వ్యాపారి తప్పనిసరిగా పాటించా లని ఆహార భద్రత శిక్షకుడు కలకండ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ ఆధ్వర్యంలో ఆహార భద్రత శిక్షణ మరియు ధ్రువీకరణ కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణ దుర్గం పట్టణంలోని హోటల్ యజమా నులు, కిరాణా వ్యాపారులు, బేకరీ నిర్వాహకులు, వీధి ఆహార విక్రేతలు పెద్ద సంఖ్యలో ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఆహార తయారీ, నిల్వ, పంపిణీ, విక్రయ ప్రక్రియలలో పాటించాల్సిన పరిశుభ్రతా




నియమాలు, భద్రతా ప్రమాణాలను శిక్షకుడు ప్రవీణ్ కుమార్ సవివరంగా వివరించారు. ఇటీ వలి కాలంలో కల్తీ ఆహారం, అస్వచ్ఛ వాతావరణంలో తయారయ్యే పదార్థాల వల్ల ప్రజారోగ్య సమస్యలు పెరుగుతు న్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న నిర్లక్ష్యమే పెద్ద అనారోగ్యాలకు దారితీస్తుందని హెచ్చ రించారు. ముఖ్యంగా వీధి ఆహార విక్రేతలు పరిశుభ్రతను పాటించడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకోవచ్చ న్నారు. ఆహార భద్రత మరియు ప్రమాణా ల చట్టంలోని సెక్షన్ 31 ప్రకారం ప్రతి ఆహార వ్యాపారి తప్పనిసరిగా ఆహార అనుమతి పత్రం పొందాలని, అనుమతి పత్రం లేని వ్యాపారాలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. కేవలం లాభాపేక్షతో కాకుండా "ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి" అనే సామాజిక బాధ్యతతో వ్యాపారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆహార పదార్థాల తయారీలో ఉపయో గించే నీటి నాణ్యత, వంట సామగ్రి పరిశుభ్రత, ఉద్యోగుల వ్యక్తిగత శుభ్రత, నిల్వ విధానాలు వంటి అంశాలపై దృశ్య ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఆహార భద్రత సేవల సంస్థ భారత ఆహార భద్రత ప్రమాణాల సంస్థ గుర్తింపు పొందిన శిక్షణ భాగస్వామి అని, ఆహార భద్రత శిక్షణ ధ్రువీకరణ భవిష్యత్తులో ఆహార వ్యాపా రులకు మరింత ప్రాముఖ్యతను తీసుకు రానుందని వివరించారు. ప్రజలు కూడా ఆహారం కొనుగోలు చేసే సమయం లో నాణ్యత, తయారీ తేదీలు, అనుమతి పత్ర వివరాలను పరిశీలించే అలవాటు పెంపొందించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. "ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి ఆహార భద్రతే పునాది" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం వ్యాపారు ల్లో మంచి అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల విభాగాధిపతి లలిత, పలువురు వ్యాపారులు, బేకరీ యజమానులు, వీధి విక్రేతలు పాల్గొన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు అంద జేశారు.

# మొక్కజొన్నలో అధిక దిగుబడికి మెళకువలు

- నకిలీ విత్తనాలపై అప్రమత్తం.. ఏ.కొండాపురంలో సింజెంటా ముఖాముఖి

- ఉత్తమ రైతులకు సన్మానం

తాడిపత్రి మే 19 సీమ వార్త :

మొక్కజొన్నలో అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన మెళకువలపై సింజెంటా కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. పుట్లూరు మండలం ఏ.కొండాపురం గ్రామంలో మంగళవారం కంపెనీ ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి అవగాహన సదస్సు జరిగింది. తాడిపత్రి, పెద్దపప్పూరు, యాడికి, పుట్లూరు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన రైతులకు సింజెంటా మొక్కజొన్న హైబ్రిడ్ రకాల ప్రత్యేకతలను ప్రతినిధులు వివరించారు. కరువు పరిస్థితులను తట్టుకోవడం, కాండం కుళ్లు, అగ్గి తెగులు వంటి ప్రధాన సమస్యలను సమర్థంగా ఎదుర్కొని అధిక దిగుబడులు సాధించే విధానాలపై క్షేత్రస్థాయిలో






సూచనలు ఇచ్చారు. విత్తనం నాటే దశ నుంచి పంట కోత వరకు పాటించాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలను తెలియజేశారు. "మార్కెట్లో నకిలీ విత్తనాల బెడద ఎక్కువగా ఉంది. రైతులు మోసపోకుండా అధికారిక డీలర్ల వద్ద మాత్రమే బిల్లుతో కూడిన ఒరిజినల్ సింజెంటా విత్తనాలు కొనుగోలు చేయాలి. ప్యాకెట్లపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి నాణ్యతను నిర్ధారించుకోవాలి" అని కంపెనీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. రైతులు తమ పొలాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, నివారణకు తగిన సలహాలు తీసుకున్నారు. అనంతరం గత సీజన్‌లో సింజెంటా విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆదర్శంగా నిలిచిన ఉత్తమ రైతులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సింజెంటా ఏరియా మేనేజర్, టెరిటరీ ఆఫీసర్లు, స్థానిక డీలర్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మేరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రంలో... కిషోర్ వికాసం ప్రోగ్రాం

.... సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు

గోరంట్ల మే 19 సీమ వార్త



సోమశీదే పల్లి ప్రాజెక్టు సీడీపీఓ శాంత లక్ష్మి ఆదేశాల మేరకు గోరంట్ల మండలం మందల పల్లి సెక్టార్ మేరెడ్డి పల్లి అంగన్వాడీ కేంద్రం నందు ఐ సి డి ఎస్ సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలకు వారి తల్లిదండ్రుల కు మొబైల్ వాడటం వలన జరిగే అనర్థల గురించి,,గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి ,బడి కి వెళ్ళి చదువుకునే వయసులో బాల్య వివాహం చేసుకోవటం వలన తల్లి బిడ్డ ఆరోగ్యం బాగుండదు అని,,వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలి అని,ౢాశీంఎశీ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలు, వారి తల్లిదండ్రులు, లబ్ధిదారులు, అంగన్వాడి కార్యకర్త సుజాత పాల్గొనడం జరిగింది..

## రైతుల పొలాల వద్ద దొంగలు పగలగొట్టిన స్టార్టర్లు

-పోలీస్ స్టేషన్ లో రైతులు ఫిర్యాదు



అమరాపురం మే19 సీమవార్త



మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీ గౌడనకుంట గ్రామంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దొంగల ముఠా రైతుల పొలాల్లో వ్యవసాయ బోర్లకు అమర్చిన స్టార్టర్లను పగలగొట్టినట్లు రైతులు మంగళవారం స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. దాదాపు 8 మంది రైతుల స్టార్టర్లను దొంగలించడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా స్టార్టర్లను పగలగొట్టడం ద్వారా దాదాపు ప్రతి రైతుకు 15 వేల రూపాయలు దాకా ఆస్తి నష్టం వాటిలినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు పుట్ట లింగప్ప, కేఎల్ సిద్ధరామప్ప, కెఎల్ జయరామప్ప, మేఘనాథ్, గంగమ్మ, శ్రీనివాస్, చిక్కన్న ,మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ స్టాటర్లను పగలగొట్టిన దొంగల ముఠా పై కఠిన చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. దీని ద్వారా రైతులు తమ తోటలకు నీరు పెట్టడానికి కూడా ఇబ్బందిగా మారినట్లు, బోర్ల ద్వారా చాలీచాలని నీరు వస్తున్నట్లు అందులో ఇలాంటి అఘాయిత్యానికి దొంగలు పాల్గొనడం ద్వారా రైతులు నష్టపోతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించి దొంగలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అభిమాన నేత చరణ్ రెడ్డి కీ... ఆత్మీయ దీవెనలు.

... గోరంట్ల లో...మాజీ మంత్రి ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి బర్త్ డే వేడుకలు

.... మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేధర్ శంకర్ ఆధ్వర్యంలో సంబరాలు.



గోరంట్ల మే 19 సీమ వార్త.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత, మాజీ మంత్రి, శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పగడాల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు మేదర శంకర ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిలో గల మేదర శంకర ఇంటి సమీపంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు మండల జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఎంపీపీ ప్రమీల మూర్తి, ఎంపీటీసీ సోమశేఖర్, సర్పంచ్ గంగాధర్, వైస్ వైసిపి కురవ సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, కలగేరి రామకృష్ణారెడ్డి, ఖాన్ బ్రదర్స్, మల్లికార్జున రెడ్డి తదితరుల నేతృతంలో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి పలువురికి పంచి పెడుతూ తన అభిమాన నేత ప్రచారం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ రెడ్డి(లచ్చి ) మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నదానం వస్త్ర దానం ఏర్పాటు

మడకశిర మే 19 సీమ వార్త

మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలో వుండు శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం నందు మంగళవారం నియోజకవర్గ పరిధిలోని అమరాపురం ఆర్య వైశ్య మహిళ మండలి సభ్యులు ఆశ్రమం లోని వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. తరువాత అన్నదానం చేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు. దాతలకు ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కార్యకర్తే భవిష్యత్ నాయకుడు అవ్వాలి

**- కార్యకర్తల ఆత్మీయ సమావేశం లో పలువురు నాయకులు**



**లేపాక్షి మే 19 సీమ వార్త :**

హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ పానంపల్లి పంచా యతీ కేంద్రంలో కార్యకర్తల ఆత్మీయ సమావేశం సిరివరం, మానేపల్లి పంచాయ తీలో విడివిడిగా సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా హిందూ పురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగతసహాయకులు డాక్టర్ సురేంద్ర నియోజవర్గ కోఆర్డి నేటర్ శ్రీనివాసరావు, బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దే శించి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి గురించి పార్టీ బలోపేతానికి గురించి గ్రామాల్లో నిలుపు కున్న సమస్యల గురించి కులం కుశంగా చర్చించడం జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎలక్షన్ గురించి సమర్థవం తమైన నాయకత్వా న్ని బలపరచి, సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. నాయకులు ప్రజల్లో ఉండాలి ప్రజా సమస్య పరిష్కారం చేయాలి అని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అభిలాష్, ఆంధ్రప్రదేశ్ టూరిజం డైరెక్టర్ జయప్ప, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్, క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్,ఎక్స్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిష్టప్ప ఆవుల రెడ్డి,వెంకటప్ప, బాబా, రఘు, రంగనాథ్, మూర్తి,రె డ్డప్ప, జకీర్, మానేపల్లి నారాయ ణప్ప, రామచంద్ర, విజయ్,రఘనాథ్, భాస్కర్ రెడ్డి, గంగా ధరప్ప, హనుమం తప్ప, మూర్తి, శంకరప్ప, సోము తదితరులు పాల్గొన్నారు.

## కాపునాడు ఆత్మీయ సమావేశం

**లేపాక్షి మే 19 సీమ వార్త :**



శ్రీ సత్యసాయి జిల్లా కాపునాడు ఆత్మీయ సమావేశం మంగళ వారం హిందూపురం లోని లక్ష్మీపురం బాలాజీ కళ్యాణమం డపం నందు నిర్వహించారు. ముందుగా శ్రీ కృష్ణ దేవరాయుల విగ్రహా న్నికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఆత్మీయ సమావేశం కు ముఖ్య అతిథు లుగా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఈటికింటి మహేష్ రాయల్, హిందూపురం నియోజకవర్గ అధ్య క్షుడు ఎస్ ఆర్ మహేష్ కుమార్, హిందూపురం పట్టణ అధ్యక్షుడు విశ్వనాథ్, లేపాక్షి, చిలమత్తూ రు, పరిగి ,మడకశిర ,అమరాపురం ,రొల్ల,ఆగలి ,రొద్దం ,పెనుకొండ, సోమందేపల్లి , పుట్టపర్తి మండలాల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు. సమావే,శంలో కాపుల సంక్షేమం అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేయడం జరిగింది. కాపులు సంఘటితంగా ఉంటే తమ హక్కులను సాధిం చుకోవచ్చని నాయకులు పిలుపునిచ్చారు.

## తాగుడుకు బానిసై...
## వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య.

**... తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన గోరంట్ల పోలీసులు.**

**గోరంట్ల మే 19 సీమ వార్త.**



తాగుడుకు బానిసై కుటుంబంలో జరిగిన చిన్నపాటి గొడవతో క్షణిక ఆవేశానికి లోనై ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గోరక పట్టణంలోని హరిజనవాడలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ సంఘటనలో కర్ణాటక రాష్ట్రంలోని మార్గాని కుంట గ్రామానికి చెందిన మాల అనిల్ కుమార్ (38) మృతి చెందాడు. వివరాల్లోకెళితే మృతుడు అనిల్ కర్ణాటకలోని మార్గాని కుంట గ్రామవాసి గత మూడేళ్ల క్రితం తన భార్య చనిపోవడంతో గోరంట్ల పట్టణానికి వలస వచ్చి మరో మహిళతో సహజీవనం చేసుకుంటూ కుటుంబ జీవనం కోసం భవన నిర్మాణ కార్మికులుగా కూలీకి వెళ్తూ ఉండేవాడని స్థానికులు తెలిపారు. అయితే ఇటీవల కొంతకాలంగా మద్యానికి బానిసై తనతో పాటు సహజీవనం చేస్తున్న మహిళతో సైతం సఖ్యత లేకుండా ఘర్షణ పడేవాడని అందులో భాగంగానే సోమవారం సాయంత్రం జరిగిన చిన్నపాటి గొడవకు మనస్థాపంచింది తన నివాసంలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై రామచంద్ర తన సిబ్బందితో అక్కడికి వెళ్లి వివరాలు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండకు తరలించినట్లు తెలిపారు. తన కుమారుడు మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడని తండ్రి మాల ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామి
## ఆలయ హుండీ ఆదాయం రూ.7.03 లక్షలు

**తాడిపత్రి మే 19 సీమ వార్త :**

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు మంగళవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. 8 నెలల కాలానికి గాను హుండీ ద్వారా మొత్తం రూ.7,03,050/- ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ హుండీ లెక్కింపునకు పర్యవేక్షణ అధికారిగా బి.అక్కిరెడ్డి వ్యవహరించారు. ఆలయ ఈవో సి.రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ ఎ.చంద్రమోహన్ ఆధ్వర్యంలో లెక్కింపు ప్రక్రియ సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు, మహిళా సేవా కర్తలు పాల్గొన్నారు. భక్తులు సమర్పించిన కానుకలను పారదర్శకంగా లెక్కించి రికార్డుల్లో నమోదు చేశారు.

## ఏపీ లా సెట్ ఫలితాల్లో
## ప్రతిభ ఘనపరిచిన సందా రాఘవ



**ధర్మవరం రూరల్ మే 19 సీమవార్త :**

ఏపీ లా సెట్ ఫలితాలలో, ధర్మవరం పట్టణం కొత్తపేట కు చెందిన సందా రాఘవ 3023 వ ర్యాంకుతో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించడం జరిగింది. వీరు ప్రస్తుతం టిడిపి పార్టీలో మంచి గుర్తింపు నాయకుడుగా, అదేవిధంగా వివిధ సేవా కార్యక్రమాల్లో తనవంతుగా దాతృత్వమును చాటుతూ ఎంతోమంది పేదలకు, విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ పట్టణములో మంచి గుర్తింపు పొందారు. భవిష్యత్తులో న్యాయవృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు తెలిపారు.

## అదృశ్యమైన బాలిక.
## టూ టౌన్ పోలీసులు కేసు నమోదు



**ధర్మవరం రూరల్ మే 19 సీమవార్త :**

పట్టణంలోని మారుతీ నగర్ కు చెందిన మెహబూబ్ షరీఫ్ ఖాన్ కుమార్తె తానియా ఖాన్ (17 సంవత్సరాలు) మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని టూ టౌన్ పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు స్నేహితులను, బంధువులను విచారించగా ఫలితం లేకపోవడంతో పోలీసులు కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఈ బాలిక ఎవరికైనా కనపడిన యెడల సెల్ నెంబర్ 9347298729కు గాని టూ టౌన్ పోలీసులకు గాని తెలపాలని తెలిపారు.

## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ విజయవంతం..

**--- సహకరించిన అందరికీ వడ్డెర నేతల ధన్యవాదాలు**




**పుట్టపర్తి,మే19 (సీమవార్త బ్యూరో) :-**

శ్రీ సత్యసాయి జిల్లా ఓబులదేవరచెరువులో ఆవిష్కరించిన వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ టీడీపీ నేతలు దేవల్ల మురళి, సామకోటి ఆదినారాయణ, పల్లపు రవీంద్ర, వెంకటేష్, ఒడిసి వడ్డెర సేవా సంఘం మండల అధ్యక్షులు ఇడగుట్ట ఆంజనేయులు, వార్త శీన మంగళవారం పుట్టపర్తి టీడీపీ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు అండగా నిలిచిన వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, హైకోర్టు న్యాయవాది వేముల బేబీ రాణి, లక్ష విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, సహకరించిన ఎల్ఐసి నరసింహులు, హనుమప్ప, సంజీవరాయుడు, బీసీ రమణ, ఓర్సు వీరభాస్కర్, డాబా గంగయ్య, తాడిపత్రి శ్రీరాములు, రామాంజనేయులు కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా విగ్రహ దాత దేరంగుల రవీంద్ర కల్పన దంపతులు, అన్నదాత బత్తల శ్రీనివాసులు, టైల్స్ దాత కుంచపు వీరభద్రతో పాటు కమిటీ సభ్యులు శ్రీనివాసులు, దండగల చెన్నకేశవులు, మస్తానమ్మ, ఆవుల గంగులప్ప, కుంచపు జయచంద్ర, అడ్వకేట్ మంజునాథ్, కుంచపు విజయ్ కుమార్, దేరంగుల చలపతి, గోగుల వెంకటనారాయణ, జెరిపిటి వెంకటనారాయణ, దండగల వెంకటేశులు, పూజారి రంగనాయకులు, దామోదర్, బ్యాంకు శీనా, విడగొట్ట వీరాంజనేయులు, మల్లెల ఆంజనేయులు, పందిబోటు వెంకటేష్, వైభవి ఆంజనేయులు, చంద్ర, సుమన్ టీవి రాజు, నవాబు కోట నాగరాజు, జెరిపిటి వెంకటేష్ లకు అభినందనలు తెలియజేశారు.

## దండు మారెమ్మకు ఘనంగా జ్యోతులు, బోనాలు

**- తుమ్మల కుంట్లపల్లిలో పండుగ వాతావరణం**



**ఓబులదేవరచెరువు (ఏప్రిల్20)సీమవార్త:**

మండలంలోని తుమ్మలకుంట్ల పల్లి గ్రామదేవత దండు మారెమ్మ ఆలయం లో జ్యోతులు,బోనాల పండుగ కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాల కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. జ్యోతులు, బోనాల సందర్భంగా ప్రతి ఇంట విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చెక్కభజనలు చేశారు. దండు మారెమ్మ బోనాల కార్యక్రమం లో భాగంగా భక్తులు,బంధువుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. దండు మారెమ్మ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాన్ని దర్శించుకున్నారు.

## చెరువులో మట్టి ఇసుక తవ్వకం

**- పట్టించుకోనిఅధికారులు!**

**- పర్యవేక్షిస్తున్న పోలీసులు**



**అమరాపురం మే 19 సీమవార్త**

మండల పరిధిలోని హాలుకూరు పెద్ద చెరువులో మట్టి ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నట్లు స్థానిక వీఆర్వో ద్వారా పోలీసులకు ఫిర్యాదు ఉండడంతో పోలీసులు చెరువు ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. చెరువులో మట్టి తోలడం ద్వారా గుంతల మయం చేసి అదేవిధంగా ఇసుకను తోలుతున్నారని సమాచారం. అది కూడా ఒక్కొక్క ట్రాక్టర్ లోడు 4వేల నుంచి 5వేల వరకు కూడా అమ్ముకున్నట్టు అధికారులకు సమాచారం అందింది. అయితే సంబంధిత అధికారులు నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా చెరువులో ఇసుకను తోలుతున్నారని ముఖ్యంగా స్థానికంగా ఉన్న వివాదం మట్టి మరియు ఇసుక తోలడం వరకు వచ్చినది. సంబంధించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని స్థానిక ప్రజలే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు ఇసుకను తోలుతున్నటువంటి వ్యక్తులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరా తీస్తున్నారు. దీనిపై స్థానిక పోలీసులు చెరువును పరిశీలించారు. రైతులు తమ తోటలకు మట్టితోలుకొనే సమయంలో ఎలాంటి వివాదం రాలేదని ప్రస్తుతం కొందరు ఇసుకను అనుమతి లేకుండా తోలడం ద్వారా వివాదం తలేత్తినట్లు గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 21వ పెళ్లిరోజు సందర్భంగా సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామికి బాణా దంపతుల పూజలు

**తాడిపత్రి మే 19 సీమ వార్త :**



పట్టణంలోని చుక్కలూరు రోడ్డు బ్రిడ్జి పక్కన ఉన్న అతి పురాతన శ్రీ సాలగ్రామ వైద్య అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ స్టేట్ సెక్రెటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి దంపతులు మంగళవారం



ప్రత్యేక పూజలు నిర్వహించారు. 21వ పెళ్లిరోజు సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న దంపతులతో ఆలయ అర్చకులు అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు. అనంతరం దంపతులను ఆశీర్వదించి శేష వస్త్రం కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా బాణా నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, స్వామివారి కృపతో తమ కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## జనాభా గణన 2027 కు
## ధర్మవరం రూరల్ లో 95 శాతము పూర్తి

**- తాసిల్దార్ సురేష్ బాబు**



**ధర్మవరం రూరల్ మే 19 సీమవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ జనాభా గనన 2027 ప్రకారం మే 18 వ తేదీ నాటికి 95 శాతము పూర్తి చేసినట్లు తాసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ పరిధిలో మొత్తం ఉన్న వి 16,344 కాగా ఇప్పటివరకు జనాభా గణన మా సిబ్బంది అధికారుల ద్వారా 15,667 ఇండ్లు పూర్తి చేయడం జరిగిందని వారు తెలిపారు. హౌస్ వర్డ్స్ లో 11,481(కుటుంబంలో ఉన్నవాళ్లు) కలవన్నారు. ఈ కార్యక్రమం మే 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నూరు శాతం పూర్తి చేస్తామని వారు తెలిపారు. ఈ జనాభా గణన లెక్కల కోసం ఎనిమినేటర్స్ 96 మంది సూపర్వైజర్లు 16 మంది తమ విధులలో కొనసాగిస్తున్నారని తెలిపారు. కేవలం గృహ స్థితిగతులు లను మౌఖికంగా కుటుంబం సమక్షంలోనే అడుగుతున్నామని తెలిపారు. మా సిబ్బంది ఆధార్ నెంబరు కానీ బ్యాంకు అకౌంట్ ఖాతా నెంబర్ గాని అడగడం లేదని వారు స్పష్టం చేశారు. కొంతమంది అపోహలకు వెళ్లి మా సిబ్బందికి సహకరించడం లేదని వారు తెలిపారు. మా సిబ్బంది ఎవరైనా ఆధార్ నెంబర్ కానీ బ్యాంకు ఖాతా నెంబర్ గాని అడిగినచో చెప్పవద్దని కూడా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో. హేమలత పాల్గొన్నారు

## శుభ కార్యక్రమములో పాల్గొన్న
## కుంచితి ఒక్కలిగా సంఘం అధ్యక్షులు



**మడకశిర మే 19 సీమ వార్త**

నగర పంచాయతీ మాలే రొప్పం గ్రామంలో వైయస్సార్సీపి నాయకుడు మారుతి ఆహ్వానం మేరకు మారెమ్మ జాతరలో పాల్గొన్న కుంచిటిగా సంఘం అధ్యక్షులు , రొల్ల జడ్పిటిసి బి అనంత అనంతరాజు. ఈ సందర్భంగా మారుతి మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు వచ్చిన పెద్దలు అనంతరాజు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించి విందు భోజనాల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, గుండుమల రఘు, హరే సముద్రం మాజీ సర్పంచ్ క్రరి అన్న, పత్తి కుంట దొడ్డయ్య, మహిళ అధ్యక్షురాలు అంజలి, కదిరేపల్లి మాజీ సర్పంచ్ ఆర్మీ మూర్తి, హరేసముద్రం నటరాజ్, నరసే గౌడ్, మడకశిర అసెంబ్లీ సోషల్ మీడియా అధ్యక్షులు మాలే గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మన వైసిపి నాయకుడు ధను ఆహ్వానం మేరకు హాజరై ఆతిథ్యాన్ని స్వీకరించిన అనంత రాజు ఇతర వైకాపా నాయకులు.

## పశు వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం



**లేపాక్షి మే 19 సీమ వార్త :**

లేపాక్షి లోని పశుసంవర్ధక శాఖ సహాయక సంచాలకుల వారి కార్యాలయంలో పశు వైద్య సిబ్బందితో డిప్యూటీ డైరెక్టర్ మంగళవారం మధ్యాహ్నం సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ ప్రస్తుతం పశు సమర్థ శాఖలో అమలవుతున్న పథకంలో నివేదికల గురించి సమీకించారు ముఖ్యంగా వేసవికాలంలో పశువులు ఆరోగ్య సంరక్షణ దృష్ట్యా నీటి తొట్టెల నిర్వహణ యాజమాన్యం గడ్డి కొడతా రాకున్నట్ల కరువు ఉపశమన చర్యలు చేపట్టాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏడిహెచ్ మోహన్ రావు డాక్టర్లు కిషోర్ జైశ్రీ గాయత్రి సముతారెడ్డి స్వాతి పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# ధర్మవరం మెగా చేనేత క్లస్టర్‌కు రూ.38.31 కోట్లు -- 22,506 మంది నేతన్నలకు మేలు





- నెలసరి ఆదాయం రూ.40 వేలకు పెంపు, 8,000 మందికి ఉపాధి లక్ష్యం

... జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ వెల్లడి.

**పుట్టపర్తి, మే19 (సీమవార్త బ్యూరో) :-**

నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద రూ.38.31 కోట్ల అంచనా వ్యయంతో ధర్మవరంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు కానున్న మెగా చేనేత క్లస్టర్ ప్రణాళికలపై జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మంగళవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాల్‌లో అధికారులతో సమీక్షించారు 9.84 ఎకరాల్లో నిర్మించనున్న ఈ క్లస్టర్ ద్వారా 22,506 మంది చేనేత కార్మికులు, 78 సంఘాలు, 10,114 మగ్గాలకు లబ్ధి చేకూరనుంది. ప్రస్తుతం రూ.235.60 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న ధర్మవరం సిల్క్ చీరలకు 2010లోనే జీఐ గుర్తింపు లభించింది. ప్రతిపాదిత మౌలిక వసతులు :- రూ.6 కోట్లతో ఆధునిక డైయింగ్ కేంద్రం, జెడ్ఎల్ డి ప్లాంట్, రూ.2.56 కోట్లతో గ్రూప్ వర్క్ షెడ్లు, రూ.2.31 కోట్లతో డిజైన్ స్టూడియో, రూ.1.94 కోట్లతో వాల్యూ అడిషన్ యూనిట్, రూ.2.10 కోట్లతో మార్కెటింగ్ కేంద్రం నిర్మిస్తారు. వ్యక్తిగత లబ్ధిదారులకు రూ.17.91 కోట్లతో నూా వస్తువులు పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ క్లస్టర్‌తో నేతన్నల నెలసరి ఆదాయం రూ.10-25 వేల నుంచి రూ.30-40 వేలకు పెరుగుతుందని, ఉత్పత్తిలో 20-30% వృద్ధి సాధిస్తామని తెలిపారు. ప్రత్యక్షంగా 8,000 మందికి ఉపాధి, ఐదేళ్లలో రూ.50-75 కోట్ల అదనపు ఎగుమతులు లక్ష్యమన్నారు. ఐదు దశల్లో ప్రాజెక్టు పూర్తి చేస్తామని, పనుల నాణ్యతలో రాజీ పడవద్దని ఆదేశించారు. 80-100 కేఎల్ డి జెడ్ఎల్ డి ప్లాంట్‌ను ఏపీపీసీబీ ప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర 2047 దార్శనికతతో ఇ-కామర్స్, గ్రీన్ బ్రాండింగ్ ద్వారా ధర్మవరం పట్టుచీరలను అంతర్జాతీయ మార్కెట్‌కు తీసుకెళ్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షలో చేనేత ఏడీ రామకృష్ణ, ధర్మవరం ఇన్‌చార్జ్ హరీష్ బాబు, ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు పరిసే సుధాకర, రాళ్లపల్లి షరీఫ్, కాచర్ల కంచన్న, కేశగాల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికంగా ఉండడానికి ప్రభుత్వమే కారణం

- జనసేన పార్టీ నాయకులు రంగేపల్లి నాగరాజు

**సోమందేపల్లి మే19 సీమ వార్త**



ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పెట్రోల్, డీజల్ ధరలు పెరగడానికి గత ప్రభుత్వమేనని వైసీపీ హయాంలో (2019-2024) విధించిన భారీ పన్నులే ప్రధాన కారణమని జనసేన పార్టీ పెనుకొండ నియోజకవర్గ నాయకులు రంగేపల్లి నాగరాజు తెలియజేశారు.వైఎస్ జగన్ పాలనలో ఇంధన ధరలపైన, వాటిపై వసూలు చేసిన పన్నులపైన మరియు జగన్ హయాంలో పెరిగిన పన్నులువ్యాట్ పెంపు వల్లనే నేడు పెట్రోల్,డీజిల్ పెరిగాయన్నారు .జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాట్ ను పెట్రోల్‌పై 31%కి, డీజిల్‌పై 22.25%కి స్థిరపరిచిందని అదనపు భారాలు 2020 సం"లో లీటర్ ఇంధనానికి అదనంగా రూ" 4 వ్యాట్, మరో రూ"1 రోడ్డు డెవలప్‌మెంట్ సెస్ వసూలు చేశారన్నారు. దీని ద్వారా లీటరు పెట్రోల్‌పై రూ" 8.59 లీటరు డీజిల్‌పై రూ" 6.48 వరకు అదనపు భారం పడిందని కోవిడ్ సమయంలో ఇతర రాష్ట్రాలు పన్నులు తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పిస్తే,ఆంధ్రప్రదేశ్ లో మాత్రం వైసీపీ ప్రభుత్వం పన్నులను యథాతథంగా ఉంచారని ప్రస్తుత పరిస్థితికి (2026) ఈ అదనపు పన్నుల కారణంగానే ప్రస్తుతం ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక కన్నా లీటర్ పైన దాదాపు రూ "7 నుండి రూ" 10 వరకు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంధనంపై కొత్తగా ఎలాంటి పన్నులు పెంచలేదని అయితే గత ప్రభుత్వం పెట్టిన అధిక పన్నుల భారాన్ని తగ్గించలేదని,అంతర్జాతీయ మార్కెట్ ధరలకు అనుగుణంగా ఇంధన ధరలు మారుతున్నాయని చెప్పడం జరిగింది. దీనిపై వైఎస్సార్‌సీపీ పార్టీ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం చాలా విడ్డూరంగా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్రం కోసం ఎవరు ఏమి చేశారో ఎవరు ఏమి అభివృద్ధి చేస్తున్నారో అందరికీ తెలుసునని జనసేన పార్టీ నాయకులు రంగేపల్లి నాగరాజు తెలియజేశారు.

# 32వ వార్డు సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం రూరల్ మే 19 సీమవార్త :**



పట్టణ 32వ వార్డులో ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, కాలువల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఇటీవల శనివారం ధర్మవరం పర్యటన సందర్భంగా ఎన్డీఏ కార్యాలయంలో మంత్రిను కలిసి 32వ వార్డు ప్రజలు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయాన్ని తెలపడం జరిగిందన్నారు. ప్రాంతంలో రోడ్లు, కాలువల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ వెంటనే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో పాటు తన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని ఆదేశించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను తక్షణమే ప్రారంభించాలంటూ సూచించగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి ప్రాంతంలో సమీక్ష నిర్వహించిన హరీష్ బాబు, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే రోడ్లు, కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించడం జరిగింది అన్నారు. ప్రజలు ఎన్డీఏ కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేయగానే వాటి పరిష్కారానికి సంబంధిత అధికార యంత్రాంగాన్ని వెంటనే కదిలిస్తూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

# మూడేళ్లలో ప్రభుత్వం వంద అబద్ధాలు చెప్పింది" బళ్లారిలో మాజీ మంత్రి శ్రీరాములు తీవ్ర విమర్శలు

**బళ్లారి, మే 19 సీమవార్త:** రాష్ట్ర ప్రభుత్వ మూడేళ్ల పాలనను తీవ్రంగా విమర్శించిన మాజీ మంత్రి బి. శ్రీరాములు, "మూడేళ్లలో వంద అబద్ధాలు చెప్పడమే ఈ ప్రభుత్వ సాధన" అని ఆరోపించారు. తన స్వగృహ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఆయన ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను "అబద్ధాలకు అధిపతి" అని విమర్శించారు; అలాగే డి.కె. శివకుమార్‌ను "అబద్ధాలకు సాక్షి" అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల సంఖ్య పెరిగిందని ఆరోపిస్తూ శ్రీరాములు, "2971 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులు ఆత్మహత్య చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వమే కల్పించింది" అని అన్నారు. పాల ఉత్పత్తిదారులకు రూ. 700 కోట్లు చెల్లించలేదని, విత్తనాలు మరియు ఎరువులు నల్లబజారులో అమ్ముడవుతున్నాయని ఆయన ఆరోపించారు. రవాణా శాఖ పరిస్థితి దిగజారిపోయిందని పేర్కొంటూ, "ఒక బస్సును బాగు చేయడానికి కూడా డబ్బులు లేవు" అని ఆయన అన్నారు; రవాణా ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చలేదని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు తమ జీతాల కోసం రోడ్లెక్కి నిరసనలు తెలుపుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు కూడా జీతాలు సక్రమంగా అందడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాలు, జాతులు, మతాలు, వర్గాల మధ్య విభేదాలను సృష్టిస్తోందని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించిన ఆయన, హిజాబ్ వివాదంపైనా, ముస్లింల కోసం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించడంపైనా అభ్యంతరం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత కలహాలను కూడా శ్రీరాములు విమర్శిస్తూ, "ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న నాలుగు కాళ్ళలో ఒకదాన్ని డి.కె. శివకుమార్ ఇప్పటికే లాగేసుకున్నారు, ఇక మిగిలింది మూడు కాళ్ళు మాత్రమే" అని వ్యంగ్య ధోరణితో వ్యాఖ్యానించారు. "ప్రజలు ఈ ప్రభుత్వ పాలనతో విసిగిపోయారు. 2028 ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు అనిల్ కుమార్ మోక, కార్పొరేటర్ హనుమంతు, గుడిగంటి హనుమంతు, వీరశేఖర్ రెడ్డి, తిమ్మప్ప, బిజెపి నాయకుడు హనుమంతప్ప తదితర పార్టీ నాయకులు, పదాధికారులు పాల్గొన్నారు.



## ఆర్డీటి సంస్థ డైరెక్టర్ మంచు ఫెర్రర్ కిలిమాంజరో ఈశ్వర్ కు అభినందనలు



**మడకశిర మే 19 సీమ వార్త**

పట్టణానికి చెందిన ఈశ్వర్ గత నెలలో 21 మంది దివ్యాంగులు అయినటువంటి పిల్లలకు శిక్షణ ఇచ్చి నేపాల్ లో ఉన్నటువంటి ఎవరెస్ట్ బేస్ క్యాంపు తీసుకుని వెళ్లి దిగ్విజయంగా తిరిగి వచ్చిన సందర్భంగా మంగళవారం అనంతపురం జిల్లా నందు ఆర్డిటి సంస్థ ఈశ్వర్ కి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ మంచో ఫెర్రర్ మాట్లాడుతూ రాబోయేటువంటి కాలంలో మరిన్ని పర్వతాలను అధిరోహించి మారుమూల ప్రాంతమైనటువంటి మడకశిర ప్రాంతానికి సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాకు అదేవిధంగా మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. రాబోయే ఎటువంటి కాలంలో ఈశ్వర్ కి మా సంస్థ తరపున సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ,నాగేంద్ర. కే ఏ, నారాయణప్ప మాజీ కౌన్సిలర్ ఉమేష్ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడి తల్లి మృతి పట్ల సంతాపం

**మడకశిర మే 19 సీమ వార్త**



పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు సురంగాల నాగరాజు మాతృమూర్తి సురంగాల చౌడమ్మ మంగళవారం శివైక్యం పొందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియచేసిన వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, సి ఈ సి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఎస్ ఇ సి మెంబర్ వైసి గోవర్ధన్ రెడ్డి, హాజరై తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, మాజీ ఒక్కలిగా కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, మండల కన్వీనర్ కళ్ళుమరి శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓంకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి ,సోషల్ మీడియా కన్వీనర్ నగేష్‌లి పట్టణ కార్యదర్శి రఘునందన్, విద్యార్థి సంఘం నాయకులు వసీంబేగ్, హరి, నరసింహులు, నాగరాజు,శివ వైఎస్ఆర్సిపి నాయకులు హాజరై నివాళులర్పించారు.

## భూముల పరిహారంపై కుదరని ఏకాభిప్రాయం .వాయిదా పడిన సమావేశం




**యాడికి మే 19 ( సీమ వార్త )**



యాడికి మండల పరిధిలోని చింతలాయపల్లె గ్రామ సమీపం లోని శ్రీ కొత్త రాయుని స్వామి ఆలయంలో మంగళవారం పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు సంబంధించిన భూముల ధరలపై సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ప్రతాప్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టా భూములు కలిగిన రైతులు తమ భూములకు ఎకరానికి రూ.30 లక్షల వరకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, ప్రభుత్వం తరఫున ఎకరానికి రూ.12 లక్షల వరకు మాత్రమే చెల్లించగలమని వెల్లడించారు. దీంతో రైతులు ప్రభుత్వ ప్రతిపాదనకు అంగీకరించకపోవడంతో సమావేశంలో తీవ్ర చర్చలు జరిగాయి.భూముల ధరల విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశాన్ని అధికారులు వాయిదా వేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు,ఎస్సై గోపాల్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**టి సుండుపల్లె మే 19 సీమ**

రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు 19 వతేది మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసారని డాక్టర్ శేఖర్ రెడ్డి డాక్టర్ రుబీన తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుచుకోవాలనియు,డాక్టర్స్ ప్రజలకు అందుబాటులో ఉంది వైద్య సేవలు అందించాలనియు, గ్రామాలలో ప్రజలకు ఆరోగ్య సేవలపై అవగాహనా కల్పించాలనియు,గ్రామాల్లో ఫీల్డ్ సిబ్బంది వైద్య సేవలలు అఅందించాలని చెప్పారు. అనంతరం ల్యాబ్, స్ట్రోర్ రూమ్, వాక్సినేషన్ గది పరిశీలించి రికార్డ్స్ తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో ఆర్బిఎస్కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీఫ్,సూపర్వైజర్ రాఘవ, డాక్టర్ శేఖర్ రెడ్డి,డాక్టర్ రూబీన,ఏంపిహెచ్ఇఒ వీర నారాయణ ,సూపెర్వైసర్ పార్వతమ్మ, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, సీనియర్ అసిస్టెంట్ రాము, స్టాఫ్ నర్స్ హేమ, అనూష, ఎల్ టి శీను పాల్గొన్నారు

## రేషన్ డీలర్ల నెలవారి సమావేశం

టి సుండుపల్లి మే 19 సీమ వార్త



తాసిల్దార్ కార్యాలయంలో 19వ తేదీ మంగళవారము మండలంలోని అందరూ చౌక దుకాణం డీలర్లకు నెలవారి సమావేశమును మండల తాసిల్దార్ లక్ష్మమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అందరు డీలర్లు మీకు ఇచ్చినటువంటి ఈ కేవైసీ పెండింగ్ లిస్టు ప్రకారము ఈ కేవైసీ చేయించాలని తెలియజేశారు. డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్డుదారులు కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని అలాగే ఎండలు ఎక్కువగా ఉన్నందు షాపు దగ్గర త్రాగు నీరు ఉంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అష్ఫల్ మండలంలోని డీలర్లు పాల్గొన్నారు

## యువకుడు ఆత్మహత్యయత్నం

గోరంట్ల మే 19 సీమ వార్త.



గోరంట్ల మండలంలోని కోరేవాండ్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది, వైద్యులు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని కోరే వాండ్ల పల్లి గ్రామానికి చెందిన సంతోష్ (18) అను యువకుడు ఫినాయిల్ సేవించి పడి ఉండగా వెంటనే గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## నేడు గోరంట్లలో మందుల దుకాణాలు బంద్.

.....ఆన్లైన్ మందుల విక్రయాలకు వ్యతిరేకంగా సమ్మె పిలుపు.



గోరంట్ల మే 19 సీమ వార్త.

ఆన్లైన్‌లో మందుల విక్రయాలను నివారించడంతో పాటు పలు కీలక డిమాండ్ల సాధన కోసం అఖిల భారత కెమిస్టుల సమాఖ్య పిలుపుమేరకు ఈ నెల 20న (బుధవారం) చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెకు శ్రీ సత్యసాయి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ?ఒక్కరోజు సమ్మె కారణంగా అత్యవసర మందుల కోసం రోగులకు, ప్రజలకు కలగబోయే అసౌకర్యానికి తాము చింతిస్తున్నామని, తమ న్యాయమైన పోరాటాన్ని అర్థం చేసుకుని ప్రజలు సహకరించాలని కోరారు. ముందుస్తుగా మందులను కొనుగోలు చేసి పెట్టుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో సైతం "పంకా"
## నేత చరణ్ కు.. జన్మదిన శుభాకాంక్షలు.

.... వెంకటరమణ పల్లి పంచాయతీ ఇంచార్జ్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు.

గోరంట్ల మే 19 సీమ వార్త.



గోరంట్ల మండలంలోని వెంకటరమణ పల్లి పంచాయతీ కేంద్రంలో మంగళవారం రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ ఇన్చార్జి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఉషశ్రీ భర్త చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నడిపోతున్న సురేందర్ రెడ్డి ప్రత్యేకంగా తయారు చేయించిన కేకును స్థానిక ప్రజలు పార్టీ శ్రేణుల మధ్య కట్ చేసి పలువురికి పంచి పెడుతూ తమ నాయకుని పై వారికున్న అభిమానాన్ని చాటుకుంటూ చరణ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## నేషనల్ తైక్వాండోలో
## మెరిసిన తాడిపత్రి కుర్రాళ్లు

- గద్వాల్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సహా 7 పతకాలు కైవసం

తాడిపత్రి మే 19 సీమ వార్త:



గద్వాల్‌లో మే 17, 18 తేదీల్లో జరిగిన 16వ ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో తాడిపత్రి తైక్వాండో క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. స్వర్ణం సహా మొత్తం 7 పతకాలు సాధించి సత్తా చాటారని స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ అనంతపురం జిల్లా కార్యదర్శి ఎం. సాయిబాబా తెలిపారు. స్వర్ణ పతకం: కె. లోకేష్ గౌడ్ -- కేడెట్ బాలుర అండర్-33 కేజీలు రజత పతకాలు: జి. తాగూర్ హర్షవర్ధన్ -- కేడెట్ బాలుర అండర్-37 కేజీలు; ఎం. తబ్రేజ్ -- కేడెట్ బాలుర అండర్-45 కేజీలు; పద్మ ప్రియ -- సబ్ జూనియర్ అండర్-32 కేజీలు; సాహిక -- సబ్ జూనియర్ అండర్-35 కేజీలు కాంస్య పతకాలు: అయాన్ యూసుఫ్ జాయ్ -- అండర్-18; ఎం. హర్షిత్ స్వరూప్ రెడ్డి -- అండర్-23 జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కార్యదర్శి ఎం. సాయిబాబా ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయాల వెనుక కోచ్ నరేష్ ఇచ్చిన శిక్షణ, కృషి ఎంతో ఉందని కొనియాడారు. తాడిపత్రి క్రీడాకారులు జాతీయ స్థాయిలో పట్టణ ఖ్యాతిని ఇనుమడింపజేశారని క్రీడాభిమానులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# వి ఎస్ కే యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అదృశ్యం। ఉపకులపతితో సహా నలుగురిపై భార్య ఫిర్యాదు

బళ్లారి, మే 18 సీమవార్త:





విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ఖూఖఖ)లో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్న మోహన్ దాస్ కె. అదృశ్యమైన ఘటన జిల్లాలో ఆందోళన కలిగించింది. విశ్వవిద్యాలయ ఉపకులపతితో సహా కొందరు వ్యక్తుల మానసిక వేధింపుల కారణంగానే తన భర్త ఇంటి నుంచి వెళ్లిపోయారని ఆయన భార్య జమీమా ఆరోపించారు; ఈ విషయమై బళ్లారి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదైంది. జమీమా దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం, మోహన్ దాస్ కె. గత అనేక సంవత్సరాలుగా రాజకీయ శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యుడిగా సేవలందిస్తున్నారు. గత ఏడాది కలబురగి జిల్లాలోని వాడి రైల్వే పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసులో, కోర్టుకు "ఏ" తుది నివేదిక సమర్పించబడిందని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, మార్చి 2025 నుండి ఆయనకు జీతం చెల్లించకపోవడమే కాకుండా, విశ్వవిద్యాలయ అతిథి గృహంలోని వసతిని ఖాళీ చేయాలని నోటీసు కూడా ఇచ్చారని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఉపకులపతి మునిరాజు, సహాయ ఆచార్యుడు వీరప్రసాద్, డ్రైవర్ సునీల్ మరియు ాణూా సిబ్బంది తన భర్తను నిరంతరం వేధించారని జమీమా తన ఫిర్యాదులో ఆరోపించారు. మే 13 ఉదయం విశ్వవిద్యాలయానికి వెళ్లిన మోహన్ దాస్, తిరిగి ఇంటికి రాలేదు. ఆయన మొబైల్ ఫోన్‌కు ఎన్నిసార్లు కాల్ చేసినా స్పందన లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయన కోసం గాలించారు. మే 16న వారు విశ్వవిద్యాలయానికి వెళ్లి పరిశీలించగా, ఆయన తన బైక్‌ను క్యాంపస్ ముందు పార్క్ చేసి, తన మొబైల్ ఫోన్ మరియు డైరీని కార్యాలయ బల్లపై వదిలి వెళ్లినట్లు గుర్తించారు. ఆ డైరీలో ఆయన తన బాధ, మానసిక ఒత్తిడి మరియు కుటుంబ పరిస్థితుల గురించి 26 పేజీల పాటు రాసి, చివరలో సంతకం చేశారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో, మోహన్ దాస్ అదృశ్యంపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మోహన్ దాస్ సుమారు 6 అడుగుల ఎత్తు, గుండ్రని ముఖం, నలుపు ఛాయ, మధ్యస్థ శరీరాకృతి మరియు నల్లటి జుట్టు కలిగి ఉంటారు. ఆయన కన్నడ, తెలుగు, ఇంగ్లీష్ మరియు తమిళ భాషలు మాట్లాడగలరు. ఆయన అదృశ్యమైనప్పుడు తెలుపు రంగు చారల చొక్కా మరియు నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ వ్యక్తికి సంబంధించిన ఏదైనా సమాచారం మీ వద్ద ఉంటే, దయచేసి బళ్ళారి గ్రామీణ పోలీస్ స్టేషన్‌ను 08392-276461 నంబరులో, మొబైల్ నంబరు 9480803049లో లేదా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను 08392-258100 నంబరులో సంప్రదించండి.

మీడియాతో మాట్లాడుతూ జమీమా ఇలా అన్నారు: "మా కుటుంబానికి న్యాయం జరగాలి. నా భర్త ఆచూకీ కనిపెట్టాలి. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న మానసిక వేధింపులు ఆగిపోవాలి."

# బళ్లారిలో భారీ వర్షం: ఈదురు గాలులకు కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం....

స్తంభించిన జనజీవనం





**బళ్లారి, మే19 సీమవార్త:** భగభగ మండే ఎండల ధాటికి కుంపటిలా మారిన బళ్లారి నగరంలో మంగళవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షం ఉక్కబోత తో అల్లాడుతున్న ప్రజలకు చల్లదనం పంచడంతోపాటు బీభత్సం సృష్టించింది. నగరంలో పలుచోట్ల చెట్లు నేలకొరగడంతో పాటు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. ఈదురు గాలులతో కూడిన వర్షానికి రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వేసవి కాలంలో కురిసిన అకాల వర్షం కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైనది. గాంధీనగర్, కౌల్ బజార్, బెంగళూరు రోడ్, మోతీ సర్కిల్, సుధా క్రాస్, హవాంబావి, బసవేశ్వర నగర్ వంటి నగరంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాల్లోని అనేక చోట్ల వర్షపు నీరు రోడ్లపైకి ప్రవహించి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించింది. కొన్ని చోట్ల దుకాణాల్లోకి నీరు చేరడంతో వ్యాపారులు భయాందోళనలకు గురయ్యారు. వర్ష తీవ్రత కారణంగా వ్యాపార లావాదేవీలు పూర్తిగా మందగించాయి, సాయంత్రానికల్లా అనేక దుకాణాలు మూతపడ్డాయి.

ఈ భారీ వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. వర్షం మొదలైన కొద్ది క్షణాల్లోనే ఆకాశంలో మెరుపులు ఎడతెరిపి లేకుండా మెరిశాయి, ఉరుములు పెద్ద శబ్దాలతో ఉరిమాయి. దీంతో పిల్లలు, వృద్ధులు, మహిళల్లో ఆందోళన నెలకొంది. భద్రత దృష్ట్యా చాలా మంది ఇళ్లలోనే ఉండిపోయారు. రాయల్ సర్కిల్, కపగల్లు రోడ్, కనేకల్ రోడ్ వంటి నగరంలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరిన ఘటనలు నమోదయ్యాయి. సరైన మురుగునీటి పారుదల వ్యవస్థ లేకపోవడంతో, వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోయి బురదమయ వాతావరణాన్ని సృష్టించింది. వర్షపు నీరు, మురుగునీరు కలవడంతో ప్రజలు దుర్వాసన, అపరిశుభ్రమైన పరిస్థితులతో ఇబ్బంది పడ్డారు. భారీ వర్షానికి ఈదురుగాలి తోడవడంతో అనేక ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడి స్తంభాలు నేలకొరిగాయి. దీంతో నగరంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. బళ్లారి నగర పాలక సంస్థ యంత్రాంగం, కే ఈ బి వారు రంగంలోకి దిగి చెట్లను తొలగించే కార్యాన్ని చేపట్టారు. రాత్రి 9 గంటలు గడిచినా నగరంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కాలేదు.

వర్షం కారణంగా రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండిపోవడంతో, ద్విచక్ర వాహనాల్లో వెళుతున్న వారు జారిపడిపోయిన పలు ఘటనలు జరిగాయి. ట్రాఫిక్ రద్దీ పెరిగి, నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. పాఠశాల, కళాశాల విద్యార్థులు, పని ముగించుకుని ఇళ్లకు తిరిగి వెళ్తున్న ఉద్యోగులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోయారు. సత్యనారాయణపేట, శ్రీ కనకదుర్గమ్మ గుడి, స్టేడియం రోడ్లలో ఉన్న అండర్ పాస్ లలో వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలు స్తంభించడంతో ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యారు. ఈ వర్షం రైతులకు మాత్రమే ఆనందాన్ని తెచ్చిపెట్టింది. ఎన్నో రోజులుగా మండుటెండతో బాధపడుతున్న ప్రజలకు ఈ వర్షం చల్లదనాన్నిచ్చినప్పటికీ, ఈ ఆకస్మిక కుండపోత వర్షం పట్టణ ప్రాంతాల్లో గందరగోళాన్ని సృష్టించింది.



వర్షాకాలానికి ముందు జరగాల్సిన సన్నాహాల లోపం మరోసారి బట్టబయలైంది; వర్షపు నీరు సాఫీగా పోవడానికి తగిన వ్యవస్థ లేకపోవడం ప్రజల ఆగ్రహానికి కారణమైంది. "వర్షం పడిన ప్రతిసారీ ఇదే సమస్య తలెత్తుతోంది. రహదారులు, మురుగునీటి పారుదల వ్యవస్థల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసినప్పటికీ, పరిస్థితిలో ఎటువంటి మార్పూ రాలేదు," అని స్థానికులు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాబోయే కొద్ది రోజుల పాటు జిల్లాలో మరింత వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది, అలాగే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## "పట్టు "పై పట్టు సాధిద్దాం..!!



-మొదటిపేజీ తరువాయి

చాకీ పెంపక కేంద్రంలో షెడ్డు, పరికరాల కోసం 9.75 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. చాకీ పెంపక కేంద్రం ఏర్పాటు, శిక్షణ, ఇతర ప్రక్రియలు, సెరికల్చర్ షెడ్లు, రేరింగ్స్, మల్బరీ ప్లాంటేషన్, హార్వెస్టింగ్ ప్రక్రియ, నీటి వాడకం, ప్లాంట్ల రకాలు, స్ప్రింక్లర్ల ఉపయోగం, తదితర వివరాల గురించి జిల్లా కలెక్టర్ సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిల్క్ సమగ్ర కార్యక్రమం కింద లో-కాస్ట్ రేరింగ్ షెడ్లని ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని, దాని ద్వారా తక్కువ ధరతో షెడ్లను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని, ఎక్కువ మంది రైతులు షెడ్ల ఏర్పాటుకు ముందుకు వస్తారన్నారు. పట్టు పరిశ్రమ కింద మల్బరీ సాగును విస్తరించాలని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. చాకీ పెంపక కేంద్రం ద్వారా ఎక్కువ మంది రైతులకు శిక్షణలు అందించాలన్నారు. జిల్లాలోని ఈ ప్రాంతాన్ని హిందూపురంలా పట్టు పరిశ్రమకు పేరు వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మల్బరీ తోటల విస్తరణకు మరియు షెడ్ల పెంపకానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ ఏడి రేణుక, తహసీల్దార్ ఓబులేసు, టెక్నికల్ అధికారి బసవరాజు, విఆర్వో అశోక్, విలేజ్ సిరికల్చర్ అసిస్టెంట్ తిప్పేస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ అపర్ణ, వ్యవసాయ శాఖ అధికారి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పల్లె పల్లె కూ.....ఏమి కావాలి,
## ఏమి చెయ్యాలి ఇదే మన టార్గెట్..!!



అనంతపురం మే 19 సీమ వార్త.

నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, పూర్తి చేసిన పనులకు ప్రారంభోత్సవాలు సిద్ధం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పి.ఆర్.ఐ ఇంజనీర్లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్, కనగానపల్లి, ఆత్మకూరు మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నిర్మాణంలో ఉన్న రోడ్ల పురోగతి గురించి చర్చించారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను ఎప్పుడు ప్రారంభించాలన్నది, ఇంకా ఏ గ్రామంలో రోడ్లు నిర్మించాలన్నది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాలు గ్రామాల వారీగా, మండల కేంద్రాలకు, ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి అవసరమైన లింకు రోడ్లను గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాల జాబితాను తయారు చేయాలని, సీఎంఆర్ఎఫ్ తో పాటు వ్యక్తిగతంగా సాయం చేసిన వాటి గురించి కూడా పూర్తిస్థాయిలో నివేదిక సిద్ధం చేయాలన్నారు...

**ఎమ్మెల్యే సునీత చొరవతో ఆత్మకూరులో తాగునీటి సమస్యకు పరిష్కారం**

గత కొన్ని రోజులుగా ఆత్మకూరు మండల కేంద్రంలోని పలు కాలనీల్లో తాగునీటి సమస్య నెలకొంది. సోమవారం రాత్రి ఎమ్మెల్యే సునీత ఆత్మకూరు మండల కేంద్రానికి వెళ్లిన సమయంలో స్థానికులు ఈ సమస్యను తెలియజేశారు. వెంటనే ఆమె జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందిని వివరించారు. జిల్లా కలెక్టర్, డిపిఓ సమస్యపై స్పందించారు. మంగళవారం ఉదయం స్థానిక అధికారులు ట్యాంకర్ల ద్వారా సమస్య ఉన్న ప్రాంతాలలో నీటిని అందించారు. సమస్య చెప్పిన వెంటనే... ఎమ్మెల్యే సునీత స్పందించారని ఈ సందర్భంగా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు..

# లులూ హైపర్‌మార్కెట్‌లో షాకింగ్ దృశ్యాలు

## పురుగులు పట్టిన పిండి, కుళ్లిన కూరగాయలు!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ప్రముఖ షాపింగ్ కేంద్రమైన లులూ హైపర్‌మార్కెట్‌లో తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒక వినియోగదారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో పరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనలకు సంబంధించి తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడటంతో అధికారులుగ్ర్భ్భాంతికి గురయ్యారు. స్టోర్‌లోని వివిధ విభాగాల నుంచి పాడైన దాదాపు 150 కిలోల ఆహార ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను ఫుడ్ సేఫ్టీ కమిషనర్ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించారు. తనిఖీల్లో భాగంగా అధికారులు హైపర్‌మార్కెట్‌లోని ఇన్-హౌస్ కిచెన్, రిటైల్ విభాగం, మాంసం విక్రయశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కిచెన్‌లో పరిశుభ్రత అత్యంత దారుణంగా ఉన్నట్లు గుర్తించారు. ఫ్రిజ్‌లలో నిల్వ ఉంచిన కుళ్లిపోయిన ఆహారాన్ని కనుగొని, వెంటనే దాన్ని పారవేయించారు. అంతేగాక ప్రాంగణంలో పురుగులు, కుళ్లిన కూరగాయలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. గడువు తీరడానికి దగ్గరలో ఉన్న ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై చిరిగిన, తప్పుదోవ పట్టించే లేబుల్స్ ఉన్నట్లు కనుగొన్నారు.రిటైల్ విభాగంలోనూ పలు ఉల్లంఘనలు వెలుగుచూశాయి. శనగపిండి, గోధుమపిండి, పప్పులు వంటివాటిలో పురుగులు పట్టి ఉండటాన్ని అధికారులు గమనించారు. కొన్ని ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌పై గడువు ముగిసిన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులను గుర్తించారు. అనేక ఉత్పత్తులపై పోషక విలువల సమాచారం, తయారీదారుడి చిరునామా, సరైన ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్




నంబర్ వంటి తప్పనిసరి వివరాలు లేకపోవడం గమనార్హం.మాంసం విక్రయించే బుచరింగ్ విభాగంలోనూ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మాంసం వ్యర్థాలతో డ్రైనేజీలు మూసుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇది ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే ప్రమాదం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ తనిఖీ అనంతరం పురుగులు పట్టిన స్వీట్లు, వంట నూనెలు, పిండి, పప్పులతో సహా సుమారు 150 కిలోల ఆహార ఉత్పత్తులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కల్తీ, కృత్రిమ రంగుల వాడకం, పురుగుల కాలుష్యం వంటి అనుమానాలతో పలు ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, తదుపరి విశ్లేషణ కోసం ల్యాబొరేటరీకి పంపించారు. ల్యాబ్ నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

# నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు

విద్యార్థులు, యువత వివిధ శిక్షణ సంస్థల కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఉద్యోగాలతోపాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

యువజన క్రీడా వారోత్సవాల కింద నైపుణ్యాభివృద్ధిపై ఐడీఓసీలో అవగాహన సదస్సు



**రాజన్న సిరిసిల్ల :** నైపుణ్యాభివృద్ధితో ఎన్నో అవకాశాలు వస్తాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నైపుణ్యాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. ఈ సందర్భంగా వివిధ శిక్షణ సంస్థలు ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి.. ఏ ఏ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు? అర్హత ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహిం చనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో నేటి యువత, విద్యార్థులు చాలా కీలకమని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటీవల విద్యా శాఖ వారోత్సవాల కింద సమ్మర్ క్యాంపులు నిర్వహించామని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఎన్నో అంశాల్లో ప్రతిభ చూపారని గుర్తు చేశారు. విద్యతోపాటు ఆటలు ఆడాలని, దీంతో శారీరక, మానసిక సమతుల్యత ఉంటుందని, క్రమ శిక్షణ అలవడుతుందని వివరించారు. ఉన్నత చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి పరిశ్రమలకు ఎలాంటి స్కిల్స్ అవసరమో తెలుసుకొని ఆ దిశలో ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఐటీఐ, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఆర్ సేటీ, జీఎంఆర్, ఐడీటీఆర్, టాస్క్ తదితర సంస్థల్లో అందిస్తున్న ఉచిత శిక్షణ కోర్సులను సద్విని యోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. పూర్తి వివరాలకు ఆయా సంస్థల్లో సంప్రదించాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో శిక్షణ పొందిన వారికి పలు సంస్థలు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు. పరిశ్రమల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అందిస్తున్న స్వయం ఉపాధి స్కీములు, సబ్సిడీ సద్వినియోగం చేసుకొని.. స్వయం యువత ఉపాధి పొందాలని ఆకాంక్షించారు.జిల్లాలోని వివిధ శిక్షణ సంస్థలు ఏడాది అంతా యువతకు శిక్షణ అందించేలా ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని సూచించారు. నర్సింగ్ పూర్తి చేసి.. విదేశాల భాష, నైపుణ్యాల్లో పట్టు ఉన్న వారికి టామ్ కామ్ ఆధ్వర్యంలో వివిధ దేశాల్లో ఉపాధి కల్పన అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. జిల్లా నుంచి ఇప్పటిదాకా 45 మందికి విదేశాల్లో కొలువులు వచ్చాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. యువత ఉపాధిని పొంది తమ తల్లితండ్రుల సంరక్షణ బాధ్యతను చూసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జీఎం ఇండస్ట్రీస్ హనుమంతు, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, ఎల్డీఎం మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు

# హోటళ్లు,లాడ్జీల యాజమాన్యాలు అలర్ట్‌గా ఉండాలి






**కరీంనగర్ :** కరీంనగర్ నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా రెక్కి నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు.హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య సూచనలు:ఖచ్చితమైన గుర్తింపు నిరూపణ హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా,అందులోని ఫోటో,వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు.యాక్టివ్ మొబైల్ నంబర్ వెరిఫికేషన్: కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్-చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలి.సీసీటీవీ నిఘా రికార్డుల నిర్వహణ. ప్రతి హోటల్‌లో హై-రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి.గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్-ఇన్ చెక్-అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.అనుమానాస్పద కదలికలపై నిఘా,లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలి.

# పురంలో... గర్జించిన కాపు గళం..!!

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో... బలిజలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

ఓట్లు మావి సీట్లు మీవి అంటే... కాపులం కాపు కాసి కడతేరుస్తాం.

రాష్ట్రంలో బలిజలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

హిందూపురంలో కాపునాడు ఆత్మీయ సమావేశం.

జిల్లా అధ్యక్షులు ఇటీకింటి మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

హాజరైన గోరంట్ల చుందూరు నరేంద్ర రాయల్, చిన్న రాయల్, మడకశిర రామాంజి. విద్యాసాగర్.





హిందూపురం మే 19 సీమ వార్త.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలిజలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి కాపునాడు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు ఇటికింటి మహేష్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో గతంలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే గా కానీ ఎంపి గా కానీ ఎమ్మెల్సీ కానీ బలిజలకు అవకాశం ఇవ్వలేదని అయినా కూటమి ప్రభుత్వానికి బలిజలు అంతా సపోర్ట్ చేశారని దీన్ని దృష్టిలో ఉంచుకొని వచ్చే ఎలక్షన్లో బలిజలకు అత్యధిక సీట్లు కావాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కాపునాడు ఆత్మీయ సమావేషానికి ఎస్ ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు ఎస్ ఆర్ మహేష్ కుమార్ పట్టణ అధ్యక్షులు బలిజ విశ్వనాథ్ వీరు మాట్లాడుతూ

శ్రీకృష్ణదేవరాల జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని రాయలసీమకు ప్రత్యేకంగా బలిజ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అనంతపురం మరియు పుట్టపర్తిలో బలిజ భవన్ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలం మరియు రెండు కోట్ల నిధులు విడుదల చేయాలని, బీసీలుగా ఉన్న బలిజలను ఓసి లో చేర్చారని, మళ్లీ బలిజలను బీసీలు చేర్చాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

రానున్న రోజుల్లో బలిజల అభివృద్ధి కోసం కాపునాడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపునాడు పెనుగొండ నియోజకవర్గం అధ్యక్షులు చందూరు నరేంద్ర మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు గోపీనాథ్ మండల అధ్యక్షులు కాపు రామాంజనేయులు, జయన్న, విద్యాసాగర్, గడ్డం చిన్న రాయల్,విద్యాసాగర్ హిందూపురం బలిజ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## " స్వపక్షం " లో "పచ్చ"ని విపక్షం...!!

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికీ రెండుపర్యాయాలు ఎంపీ.గా, రెండుపర్యాయాలు ఎమ్మెల్యే గా, సుమారు 25 సంవత్సరాలు జిల్లా పార్టీ అధ్యక్షులుగా పార్థసారథి పనిచేసి పార్టీ శ్రేణులతో, అధిష్టానంతో మంచి సంబంధాలు ఉన్నాయి. అదే విధంగా నిమ్మల కిష్టప్ప ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ఉన్నారు.ఆయన సైతం మంత్రి సవిత ను బహిరంగంగా వ్యతిరేకిస్తున్నారు.ఈ కారణంగా పార్టీలోని కీలకనేతలు., ఈ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల అనుచరులు మంత్రి తీరుపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.ఆమెపై ప్రజల్లో నేతల్లో బలంగా ఉన్న అసంతృప్తి అధిష్ఠానం దృష్టికి వెళ్లింది కూడా...దీనికి తోడు ప్రతి పక్ష వైకాపా నేత కూడా బలంగానే ఉన్నారు. జగన్ మంత్రివర్గంలో మంత్రిగా ఉన్న ఉష శ్రీ చరణ్ పెనుకొండ కేంద్రంగా సవిత నియోజకవర్గంలో ఢీ అంటే ఢీ అనే విధంగా రాజకీయాలు నడపడం సవితమ్మ కు గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్లుగా పరిస్థితి మారింది. త్వరలో నిర్వహించనున్న మహానాడులో పార్టీ అనేక సంస్కరణలు చేపట్టనున్నట్లు సమాచారం. యువనాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ లోకేష్ టీం కు మంత్రి వర్గంలో అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. ఇలాంటి మార్పులలో భాగంగా సవిత ను మంత్రివర్గం నుండి తొలగించడం ఖాయమని విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఈవిడతలో చివరి ఏడాది ఎన్నికల హడావిడికి సరిపోతున్న రెండేళ్ల కాలంలో గతంలో అధికారంలో ఉండి కొన్ని ప్రధాన అంశాలలో వైఫల్యం చెందిన అన్ని పనులు ఇపుడు పూర్తిచేసేందుకు బాబు ప్రయత్నం చేస్తున్నారు.అయితే నిధుల కొరతతో తక్కువ సమయంలో అవి పూర్తి కావడం సాధమయే పనికాదని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వానికి సవాలుగా మారిన రాజధాని నిర్మాణం, అదేవిధంగా పోలవరం నిర్మానానికి అవసరమైన నిధులు లోటు వెక్కిరిస్తున్నాయి.రాష్ట్రంలో భారీ ఆర్థికలోటు ఉన్న విషయం అందరికీ తెలిసిందే అయినా... ఇదిలా ఉండగా మితిమీరిన విలాసాల బడ్జెట్..కేవలం ముఖ్యమంత్రి ప్రత్యేక విమానాలకు, హెలికాప్టర్ల ఖర్చు ఈ రెండేళ్లలో రూ.150 కోట్లు దాటినట్లు ఆర్థిక నిపుణుల అంచనా..అంతేగాక కేవలం మంత్రి స్థాయిలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేక విమానాలు వినియోగించుకోవడం కూడా ప
లు విమర్శలకు చేయిస్తోంది.చంద్రబాబుకు హితుడు, సన్నిహితుడు సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ్ స్వయంగా ఈ అంశాలను మీడియా ముందు లేవనెత్తడం విశేషం.అదే విధంగా వారం రోజుల క్రితం హైదరాబాద్ లో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ ప్రభుత్వాలు కాన్వాయ్ పేరిట వందలాది వాహనాలతో బారీ శ్రేణి వెళ్లడం, ఇంధనం వృతాచేయడం మంచిది కాదని హితవు పలికిన సంగతి విదితమే..తక్షణం స్పందించినా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తమ వాహన శ్రేణి కుదించి రెండు వాహనాలకు పరిమితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే లోకేష్ నిబంధనలకు విరుద్ధంగా ప్రజాధనం వృత్తాచేస్తూ ప్రత్యేక.విమానంలో పుట్టపర్తి వెళ్లడం విశేషం.. అదే విధంగా ఈ ప్రభుత్వంలో అభివృద్ధికి రూ.కోటి ఖర్చుచేస్తే ఆ పనిపై ప్రచారానికి రూ.30 లక్షలు ఖర్చుచేసి సంప్రదాయం చాలాకాలంగా వస్తుంది. కేంద్రంలో బీజేపీతో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన టీడీపీ అధినేత ఏమి చేద్దామన్నా నిధులు లేవని నిరాశను వ్యక్తం చేయడం విశేషం.ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీల్లో సగం హామీలు అమలు చేయక పోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.కేంద్రప్రభుత్వ అధికారంలో టీడీపీ భాగస్వామి కావడం, ప్రధానిమోది తో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం కారణంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముఖ్యమంత్రి పుష్కలంగా కేంద్రం నుండి నిధులు తెచ్చి దీర్ఘకాలంగా ప్రభుత్వానికి సవాల్ గా మారిన అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం పూర్తిచేయడం ద్వార బాబు తన పేరును చరిత్ర పుటల్లో నిలుపుకోవాలని ప్రజలు కోరుతున్నారు.